సంపుటి :02 సంచిక :115 పేజీలు :05
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

## కాజీపేటలో 'మెము' రైళ్ల తయారీ

- 2026 నాటికి ఆర్ఎంయూ పనులు పూర్తి
- ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందిస్తాం..
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి కేంద్ర రైల్వేమంత్రి హామీ

04



## ట్రాన్స్ కో డైరెక్టర్ గా సంపత్ కుమార్

04



బుధవారం 25, జూన్ 2025

దర్జాగా సర్కార్ ఉద్యోగం.. నెల నెలకు ఠంచనుగా జీతం.. ఇవి కాక గవర్నమెంట్ అలవెన్సులు.. టీఏలు, డీఏలు, ఒక కారు.. ఒక డ్రైవర్.. సకల సౌఖ్యాలు, వసతులు అనుభవిస్తున్నప్పటికీ.. కొందరు ప్రభుత్వ అధికారులు అక్రమార్జనకు అలవాటు పడ్డారు. సిగ్గూశరం.. మానం.. మసి లేకుండా.. ప్రజల నుంచి జలగల్లా డబ్బు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా అందించాల్సిన సేవలకు కూడా రేటు కడుతున్నారు. ముక్కు పిండి మరీ వసూలు చేసి ఉచిత సేవలను డబ్బు సేవలుగా మారుస్తున్నారు. గడిచిన ఆరు నెలల్లో ఏసీబీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 123 చోట్ల దాడులు నిర్వహించారు. 223 మంది లంచావతారాలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకన్నారు. వీరి నుంచి సుమారు రూ.100 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు. దీన్నిబట్టి మన సర్కార్ ఆఫీసుల్లో లంచం ఏ రేంజ్‌లో తాండవమాడుతుందో అర్థం చేసుకోవచ్చు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- ప్రభుత్వ శాఖల్లో పెరుగుతున్న అవినీతిపరులు
- ఊపిరి సలపలేని విధంగా ఏసీబీ దాడులు
- ఆరునెలల్లో 123 ఏసీబీ కేసులు.. 223 మంది అరెస్ట్
- రూ.97.42 కోట్ల విలువైన అక్రమాస్తుల గుర్తింపు
- నిందితుల్లో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులే అధికం



02

# కరెన్సీ మింగే తిమింగలాలు !

**ప్రభుత్వ శాఖల్లో పెరుగుతున్న అవినీతిపరులు**

ఉద్యోగంలో తిరిగి చేరేందుకు అనుమతులు ఇచ్చేందుకు ఉపాధ్యాయుడి నుంచి రూ.15,000 లంచం తీసుకుంటూ ఈ నెల 16న ములుగు జిల్లా డీఈవో గార్ల పాణిని, రూ.5 వేలు పుచ్చుకుంటూ జూనియర్ అసిస్టెంట్ దిలీప్‌కుమార్ యాదవ్ అవినీతి నిరోధకశాఖకు రెడ్ హ్యాడెండ్‌గా పట్టుబడ్డారు.




మరిపెడ, మహబూబాబాద్ సబ్ డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన అనుమతులు ఇచ్చేందుకు టీజీ ఎన్పీడీసీఎస్ఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ జనగాం నరేశ్ బాధితుడిని రూ.లక్ష డిమాండ్ చేశాడు. గతంలోనే రూ.20 వేలు తీసుకుని, తాజాగా మరో రూ.80 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ ఆయన్ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నది. ఘటన 18వ తేదీన మహబూబాబాద్‌లో జరిగింది.



వాటర్ ప్లాంట్ అనుమతుల కోసం వెళ్లిన గ్రామస్తుడిని పంచాయతీ కార్యదర్శి మర్రి శివకృష్ణ రూ.12 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ పక్కా స్కెచ్‌తో బాధితుడి నుంచి రూ.12,000 లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటన మంగళ వారం నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం గోడిసేరాల్ గ్రామంలో వెలుగు చూసింది.



వాటర్ సర్వీస్ సెంటర్‌కు అనుమతులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శి పటోళ్ల నాగలక్ష్మి రూ.8 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నది. ఈ ఘటన మంగళ వారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుధేరా గ్రామంలో చోటు చేసుకుంది.



పి. నాగలక్ష్మి లంచం: 8వేలు

హైదరాబాద్‌లో గోల్నాకా అసిస్టెంట్ ఇంజినీర్ మనీషా సోమవారం రూ.15 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. బిల్లు ప్రాసెస్ చేసి, ఉన్నతాధికారులకు పంపించడానికి రూ.20 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ పక్కా స్కెచ్‌తో మనీషాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితులు ముందుగా ఆమెకు రూ.5 వేలు ఇచ్చారు. మిగిలిన సొమ్ము ఇవ్వలేక ఏసీబీని సంప్రదించారు.

## రేషన్ అక్రమాలపై సీరియస్




- మూడు మండలాల్లో రేషన్ దుకాణాలపై దాడులు
- అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ రైస్ పట్టివేత
- 75 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ వెల్లడి
- ఏడు కేసులు నమోదు చేసినట్లు ప్రకటన
- ఓ రైస్ మిల్లు వద్ద 260 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత
- 'అక్షరదర్బార్' కథనానికి స్పందన

03

## మూడు నెలల్లో 'సర్పంచ్' ఎన్నికలు నిర్వహించండి

- నెలలోపు వార్డుల విభజన చేయాలి..
- ఇప్పటికే జాప్యమైంది.. ఇకమీదట జాప్యం వద్దు..
- రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

03



## తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు?

మహిళా శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా బాల రక్షా భవన్ లోని తాత్కాలిక ఉద్యోగుల్లో కొందరిని జిల్లా కలెక్టర్ డా సత్యశారద తొలగించినట్లు తెలిసింది. బాల రక్షాభవన్ లోని తాత్కాలిక ఉద్యోగులను ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేస్తారు. అయితే ఈసారి కొందరు తాత్కాలిక ఉద్యోగులను రెన్యువల్ చేసే ప్రతిపాదనలకు ఆమోదం తెలపకుండా తాజాగా జిల్లా కలెక్టర్ పక్కన పెట్టినట్లు సమాచారం.

05

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి**

చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి

05

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**- మొగుళ్ళపల్లిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: రైతు భరోసా నిధులు విడుదల చేయడానికి హర్షిస్తూ బుధవారం మొగుళ్లపల్లి మండల ప్రధాన కూడలి వద్ద మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "రైతు భరోసా" సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి మాట్లాడుతూ.. వారం రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో బదిలీ సందర్భంగా రైతులు సంబరాలు నిర్వహిస్తున్నారని, వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఏఎంసి చైర్మన్ మహమ్మద్ రఫీ జిల్లా నాయకులు తక్కల్లపల్లి రాజు చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ దండ వెంకటేశ్వర రెడ్డి. మంద రవీందర్.కేతరాజు రమేష్.గూడూరి రఘుపతి రెడ్డి. నడిగోటి రాము. చిలుకూరి దేవేందర్ రెడ్డి. గజ్జి రాజకుమార్ ఒనపాకల ప్రసాద్ నీరటి మహేందర్ పదదల ప్రకాష్ రావు గుండారపు తిరుపతి మంగళంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# సర్కార్ ఆఫీసుల్లో
# లంచావతారాలు

- ప్రభుత్వ శాఖల్లో పెరుగుతున్న అవినీతిపరులు
- ఊపిరి సలపలేని విధంగా ఏసీబీ దాడులు
- ఆరునెలల్లో 123 ఏసీబీ కేసులు.. 223 మంది అరెస్ట్
- రూ.97.42 కోట్ల విలువైన అక్రమాస్తుల గుర్తింపు
- నిందితుల్లో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులే అధికం

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి**

**తెలంగాణలో అవినీతి అధికారులు ప్రభుత్వశాఖల్లో లంచావతారాలు ఎత్తారు. సర్కార్ ఇచ్చే జీతం కాకుండా అక్రమార్జనకు ఆశపడుతున్నారు. అడ్డూ అదుపు లేకుండా బాధితుల నుంచి సొమ్ము దోచుకుంటున్నారు. అధికారులు, ఉద్యోగులు విధి నిర్వహణపై దృష్టి సారించకుండా అక్రమాస్తుల పెంపుదలలో పోటీ పడుతున్నారు. గత ఏడాది మొత్తంగా 152 ఏసీబీ కేసులు నమోదవగా.. ఈ ఏడాది గత ఆరు నెలల వ్యవధిలోనే ఏసీబీ ఏకంగా 123 కేసులను నమోదు చేయడం గమనార్హం. నిత్యం రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అవినీతి అధికారులు పట్టుబడుతూనే ఉన్నారు. అవినీతి కేసుల్లో చిక్కిన వారిలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు ఉన్నారు. రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు అక్రమ ఆస్తులు సమకూర్చుకున్న సందర్భాలు సాధారణంగా మారిపోయాయి. ఉన్నతాధికారులైతే వందల కోట్ల అక్రమాస్తులతో దర్జాగా జీవిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "ఎంత సంపాదించావు?" అనే ప్రశ్న కంటే "ఎంత వెనకేశావు?" అనే లెక్కలే ఇక్కడ ప్రధానంగా మారాయని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.**

- ఉద్యోగంలో తిరిగి చేరేందుకు అనుమతులు ఇచ్చేందుకు ఉపాధ్యాయుడి నుంచి రూ.15,000 లంచం తీసుకుంటూ ఈ నెల 16న ములుగు జిల్లా డీఈవో గార్ల పాణిని, రూ.5 వేలు పుచ్చుకుంటూ జూనియర్ అసిస్టెంట్ దిలీప్కుమార్ యాదవ్ అవినీతి నిరోధకశాఖకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు.




లంచం తీసుకుంటూ పట్టుబడిన ములుగు డీఈవో పాణిని (ఫైల్)

- మరిపెడ, మహబూబాబాద్ సబ్ డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన అనుమతులు ఇచ్చేందుకు టీజీ ఎన్పీడీసీఎస్ఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ జనగాం నరేశ్ బాధితుడిని రూ.లక్ష డిమాండ్ చేశాడు. గతంలోనే రూ.20 వేలు తీసుకుని, తాజాగా మరో రూ.80 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ ఆయన్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నది. ఘటన 18వ తేదీన మహబూబాబాద్లో జరిగింది.
- వాటర్ ప్లాంట్ అనుమతుల కోసం వెళ్లిన గ్రామస్తుడిని పంచాయతీ కార్యదర్శి మర్రి శివకృష్ణ రూ.12 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ పక్కా స్కెచ్తో బాధితుడి నుంచి రూ.12,000 లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ ఘటన మంగళవారం నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం గోడిసేరాల్ గ్రామంలో వెలుగు చూసింది.



పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ

- వాటర్ సర్వీస్ సెంటర్కు అనుమతులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శి పటోళ్ల నాగలక్ష్మి రూ.8 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నది. ఈ ఘటన మంగళవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుధేరా గ్రామంలో చోటు చేసుకుంది.
- హైదరాబాద్లో గోల్నాకా అసిస్టెంట్ ఇంజినీర్ మనీషా సోమవారం రూ.15 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. బిల్లు ప్రాసెస్ చేసి, ఉన్నతాధికారులకు పంపించడానికి రూ.20 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ పక్కా స్కెచ్తో మనీషాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బాధితులు ముందుగా ఆమెకు రూ.5 వేలు ఇచ్చారు. మిగిలిన సొమ్ము ఇవ్వలేక ఏసీబీని సంప్రదించారు.

### దాడులు ఇలా..

**అవినీతి నిరోధక శాఖ ఈ ఏడాది అవినీతిపై తన దూకుడును మరింత పెంచింది. 2024లో మొత్తం 152 కేసులు నమోదైతే, ఈ ఏడాది గత ఆరు నెలల్లోనే 122 కేసులు నమోదు చేసింది. ఈ కేసుల్లో 159 మంది ప్రభుత్వ ఉద్యోగులతో సహా మొత్తం 223 మందిని అరెస్టు చేశారు. అక్రమ ఆస్తుల కేసుల్లో దర్యాప్తు కొనసాగుతుండగా, ఇప్పటికే రూ.97.42 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ శాఖలతో పాటు ఇతర ప్రజా సంబంధ విభాగాల్లో అవినీతి ఆరోపణలు అధికంగా నమోదైనట్లు ఏసీబీ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో ఓ అధికారి ఏసీబీకి పట్టుబడగా రూ.17.73 కోట్ల అక్రమ ఆస్తులను ఏసీబీ గుర్తించింది.**

### పలు-శాఖల్లో..

**అదిలాబాద్ లో ఈడబ్ల్యూఐడీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిన్నంవార్ శంకర్ ను రూ.50,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. అత్యంత చర్చనీయాంశమైన కేసుల్లో మాజీ హెచ్ఎండీఏ డైరెక్టర్ శివ బాలకృష్ణ విషయంలో 200కు పైగా అక్రమ ఆస్తులను గుర్తించడం రాష్ట్వవ్యాప్తంగా కలకలం రేపింది. గత ఏప్రిల్ లో మెడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాకు చెందిన టీఎస్ ఎస్ పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ అనిల్ కుమార్ 30 కోట్లకు పైగా అక్రమ ఆస్తులతో ఏసీబీకి చిక్కాడు. వరంగల్ జిల్లా మహబూబాబాద్ లో సబ్-రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ కూడా అక్రమ ఆస్తుల కేసులో దోషిగా నిర్ధారణ అయింది. రెవెన్యూ శాఖలో భూమి రిజిస్ట్రేషన్, ఆస్తి బదిలీలు, భూ సమస్యల్లో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. పౌర సరఫరాల శాఖలో రేషన్ కార్డుల పంపిణీ, సబ్సిడీ పథకాల్లో అక్రమాలు జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో కంటే ఇప్పుడు ఫిర్యాదుల సంఖ్య పెరిగిందని ఏసీబీ అధికారులు వెల్లడిస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల ఈ పరిణామం జరిగిందంటున్నారు. తమ శాఖకు రోజుకు తక్కువలో తక్కువగా 20 ఫిర్యాదులు వస్తున్నాంటున్నారు. ఏసీబీకి నమ్మకం పెరుగుతోందనడానికి ఇదో నిదర్శనమని పేర్కొంటున్నారు. పట్టుబడిన అధికారుల్లో 64శాతం మందికి శిక్షలు పడుతున్నాయన్నారు. దీనిని 70శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.**

# నర్సంపేట పోస్టాఫీసులో ఆధార్ సేవలు పునః ప్రారంభం

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పోస్ట్ ఆఫీసులో తిరిగి ఆధార్ సేవలను పునః ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్ స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్తగా ఆధార్ కార్డ్ నమోదు వివరాలను ఉచితంగా చేసుకోవాలని సూచించారు.ఆధార్ లో డెమోగ్రాఫిక్ సవరణలకు రూ.50, బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం, 16సం పైబడిన వారికి రూ.100, ఆధార్ ప్రింట్ కోసం రూ.30 ఛార్జ్ చేస్తున్నట్లు పేర్కొనడం జరిగింది. ఆధార్ కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో సంప్రదించగలరని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి. ఏ రాజన్, ఎం టి ఎస్ రాజు, సిబ్బంది ప్రదీప్, సంపత్, షాబుద్దిన్, క్రిష్ణ కిషోర్, నాగేందర్, తిరుపతి, రవి, అనూష పాల్గొన్నారు.

# చిట్యాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చిట్యాల ఎస్ఐ 2 ఎస్. ఈశ్వరయ్య స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ తో కలిసి విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. తెలంగాణ ఆంటీ నార్కొటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి వివరించారు. చిట్యాల ఎస్సై 2 ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి పోలీస్ కానిస్టేబుల్స్ లాల్ సింగ్ రంజిత్ క్రాంతికుమార్ పాల్గొన్నారు






## రేషన్ అక్రమాలపై
# సీరియస్!

- మూడు మండలాల్లో రేషన్ దుకాణాలపై దాడులు
- అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ రైస్ పట్టివేత
- 75 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్ఓ వెల్లడి
- ఏడు కేసులు నమోదు చేసినట్లు ప్రకటన
- ఓ రైస్ మిల్లు వద్ద 260 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత
- 'అక్షరదర్బార్' కథనానికి స్పందన


యథేచ్ఛగా పీడీఎస్
రైస్ అక్రమ దందా
- ఈ వ్యవహారం వెనుక రైస్ మిల్లర్ల పాత్ర
- కొందరు రేషన్ డీలర్ల సహకారం

- సమగ్ర విచారణ ఎక్కడ

అక్షర దర్బార్ 21 Jun 2025 - Page 5
https://www.aksharadarbar.com/epaper/clip/15776

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్ : భూపాలపల్లి జిల్లాలో రేషన్ అక్రమార్కులపై పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు కొరడా ఝులిపించారు. రేగొండ, గోరికొత్తపల్లి, భూపాలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడులు జరిపారు. అక్రమంగా నిల్వ ఉన్న సుమారు 75 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. రేషన్ కార్డుదారులకు అందాల్సిన పీడీఎస్ రైస్ భూపాలపల్లి జిల్లాలో పక్కదారి పడుతుండటం, బహిరంగ మార్కెట్ లో అమ్మకం జరుగుతుండటంపై 'యదేచ్ఛగా పీడీఎస్ రైస్ అక్రమ దందా' శీర్షికన ఈనెల 21న 'అక్షరదర్బార్' పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం స్థానికంగా కలకలం రేపింది. పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు స్పందించి రేషన్ బియ్యం అక్రమ దందాను తీవ్రంగా పరిగణించారు. మూడు బృందాలుగా ఏర్పడి రెండు రోజుల నుంచి మూడు మండలాల్లో పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. భూపాలపల్లి మండలం వేశాలపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న 42 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ రెడ్డి పట్టుకొని 6ఏ కేసు నమోదు చేశారు. రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో రేషన్ డీలర్ వద్ద 12 క్వింటాళ్ల 86 కిలోలు అదనంగా ఉండటంతో రేగొండ డిప్యూటీ తాసిల్దార్ రజాక్ పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇదే మండలంలో దామరంచపల్లె గ్రామంలోని రేషన్ దుకాణంలో 7 క్వింటాళ్ల 1 కిలో బియ్యం అదనంగా ఉండటంతో గుర్తించి ఆయన సదరు రేషన్ షాపు డీలర్ పై కేసు నమోదు చేశారు. రావులపల్లి గ్రామంలోని రేషన్ దుకాణంలో బియ్యం నిల్వల్లో 18 క్వింటాళ్లు తక్కువగా ఉండటంతో షాపు డీలర్ పై కేసు నమోదు చేశారు. ఇదే గ్రామంలో ఏడు క్వింటాళ్ల 59 కిలోల బియ్యం తక్కువగా ఉండటంతో మరో కేసు నమోదు చేశారు. అంతేకాకుండా గోరికొత్తపల్లి మండల కేంద్రంలో విజిలెన్స్ అధికారులు దాడులు జరిపి రేషన్ డీలర్ పై కేసు నమోదు చేశారు. మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల రేషన్ డీలర్ ను లబ్దిదారులకు తూకంలో తక్కువ ఇస్తున్నట్లు ఫిర్యాదు రావటంతో సస్పెండ్ చేశారు.

### - 260క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

**గత రెండు రోజుల క్రితం చిట్యాల మండలంలోని జడల్ పేట సమీపంలోని ఒక రైస్ మిల్లు వద్ద లారీలో రవాణాకు సిద్ధంగా ఉన్న 260 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకుని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. రైస్ మిల్లు యజమానితో పాటు లారీ డ్రైవర్, మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమంగా అమ్ముకుంటున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి శ్రీనాథ్ బుధవారం 'అక్షరదర్బార్' కు చెప్పారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు కిలో రెండు కిలోలు తక్కువ తూకం వేస్తూ కార్డుదారులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి డీలర్లపై లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.**

# జర్నలిస్ట్ పై దాడి హేయమైన చర్య

### - టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : ప్రజా స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కోసం నిస్వార్థంగా నిరంతరం పనిచేసే జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్యని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకలను వెలుగులోకి తీసుకురాగా, ఆయనపై కొంతమంది దుండగలు దాడి చేసి అత్యాయత్నం చేసే ప్రయత్నం చేశారు. ఇది కేవలం శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి కాదని జర్నలిస్టులపై దాడిగా ఆయన పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డికి మద్దతుగా కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ అశోక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సామల శ్రీనివాస్,ఎడ్ల సంతోష్, రవి భాస్కర్, ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సమ్మయ్య ,శీను,రాంబాబు, జెల్ది రమేష్,సర్వేశ్వరరావు,రవి,బండారి రాజు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోకుండా మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సాయి రమణ విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల నివారణ చర్యలు భాగంగా బుధవారం దుగ్గొండి మండలంలోని గిర్ని బావి లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల విద్యాలయంలో దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి దుగ్గొండి సీఐ సాయి రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాల వాడకం వలన ప్రజలు ముఖ్యంగా యువత తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని తెలిపారు. అనంతరం దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ మాట్లాడుతూ గురువుల మాటలు వింటూ విద్యార్థులు సరైన మార్గంలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.






# ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ సీఈవో తనిఖీ

అక్షర దర్బార్,శాయంపేట : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించేలా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పలు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో ఫణి చంద్ర తదితరులు ఉన్నారు.

# సర్వే ప్రకారం పట్టాలివ్వాలి

### - మాజీ ఎంపీటీసీ ధారావత్ రవి నాయక్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : నారాయణపురం గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టాలు ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ ధారావత్ రవి నాయక్ అన్నారు. బుధవారం నారాయణపురం రైతుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధారావత్ రవి నాయక్ మాట్లాడుతూ.. ఏడేళ్లుగా నారాయణపురం గ్రామ రైతులకు పట్టాలు లేక ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి 700 మంది రైతులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని అన్నారు. అలాగే 600 మంది రైతులకు సంబంధించిన భూములను ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నా నేటికి పట్టాలు ఇవ్వలేదని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నారాయణపురం రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.



# న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు క్యాంపస్ ప్రారంభం

అక్షరదర్బార్, హైదరాబాద్: విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93% మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఈ కొత్త క్యాంపస్‌లో 2,500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పించారు. అలాగే, 1,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి, విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు.న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు అత్యాధునిక అభ్యాస వాతావరణం కల్పిస్తోంది. ఇక్కడ విద్యార్థులకు రోబోటిక్స్ కోసం ప్రత్యేకంగా ఆన్-క్యాంపస్ మేకర్స్ ల్యాబ్ అందుబాటులో ఉంది. అలాగే, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ పరిశోధనా సౌకర్యాలు లభిస్తాయి. ఐసీపీసీ వరల్డ్ ఫైనలిస్ట్, క్రెడ్, మాజీ టెక్ లీడ్ అయిన అశ్విన్ కె, మేక్‌మైట్రిప్, మాజీ ప్రిన్సిపల్ ఇంజినీర్ సౌమిత్ర మిశా, ఇస్రో, మాజీ ఉద్యోగి సిద్ధార్థ్ మాలిక్ లాంటి పరిశ్రమ నిపుణులు రూపొందించిన పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ వాతావరణం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను, ప్రయోగాలు చేసే తత్వాన్ని పెంపొందిస్తుంది. తొలి రోజు నుంచే నిజ ప్రపంచ ఉత్పత్తులను తయారు చేసే దిశగా వారిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల విద్యార్థులు కేవలం సైద్ధాంతిక జ్ఞానాన్ని పొందడమే కాకుండా, ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా నేర్చుకుంటారు. "న్యూటన్ స్కూల్‌లో, మేము టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తున్నాం.






## మూడు నెలల్లో 'పంచాయతీ'
# ఎన్నికలు నిర్వహించండి

- **నెలలోపు వార్డుల విభజన చేయాలి..**
- **ఇప్పటికే జాప్యమైంది.. ఇకమీదుట జాప్యం వద్దు..**
- **రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు హైకోర్టు ఆదేశం**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని బుధవారం హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని ప్రశ్నించింది. లోకల్ ఎన్నికల నిర్వహణపై పలువురు మాజీ సర్పంచ్లు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి విచారణ చేపట్టారు.

**- పిటిషనర్లు, ప్రభుత్వం, ఈసీ తరపు వాదనలు..**

తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్నదన్నారు. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించగా, వారు పట్టించుకోకపోవడంతో పాలన కాస్త కుంటుపడిందన్నారు. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధమని కోర్టుకు విన్నవించారు. గతం పాలకవర్గాలు సర్కార్ డబ్బు ఇస్తుందనే నమ్మకంతో సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారని, కానీ.. ప్రభుత్వం వారికి నిధులు విడుదల చేయలేదన్నారు. ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, లేదంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలని వాదించారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ తన వాదన వినిపిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోర్టుకు తెలిపారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున.. ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

## సైబర్ నేరాలపై అవగాహన

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : సైబర్ నేరాల వల్ల రైతులకు అవగాహన కలిగి ఉండాలని మొగుళ్లపల్లి ఏఎస్ఐ రాజేశం తెలిపారు, మొగుళ్లపల్లి ఎస్సై బి అశోక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాజేశం మాట్లాడుతూ.. సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని చెప్పుకొని అమాయకులకు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి సందేహాలు ఉన్న 1930 నెంబర్ కి కాల్ చేసి పోలీసుల నుండి సహాయం పొందవచ్చని తెలిపారు.



## వ్యాసరచన పోటీలు

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లింగాల కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులు గంజాయి, స్మోకింగ్, మద్యపానానికి దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, వెంకన్న, భాగ్యశ్రీ, రవీందర్, పద్మ, కొమురెల్లి, ఎం ఆర్ సి. సిబ్బంది వేణు, శ్రీనివాస్, శివకుమార్, చంద్రమౌళి రమేష్ పాల్గొన్నారు.



## కాజీపేటలో 'మెమూ' రైళ్ల తయారీ

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కేంద్ర రైల్వేమంత్రి హామీ**



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: వచ్చే ఏడాది మే నాటికి తెలంగాణలోని కాజీపేట 'రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' (ఆర్ఎంయూ) పూర్తి చేస్తామని, దానిలో మెయిన్లైన్ ఎలక్ట్రిక్ మల్టీపుల్ యూనిట్ (మెమూ) రైళ్ల తయారీ కూడా ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. తెలంగాణలో చేపట్టనున్న అనేక రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బుధవారం ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైల్వేమంత్రి మాట్లాడుతూ.. ప్రయాణికులకు రవాణా సేవలు మరింత సులభతరం చేసేందుకు, త్వరలోనే దేశవ్యాప్తంగా రైళ్లను అందుబాటులో తీసుకువస్తామని, దీనిలో భాగంగానే మెము రైళ్ల సంఖ్య పెంచుతామన్నారు. ఒక్కో మెమూ రైలుకు 16నుంచి20 కోచ్‌లు ఉంటాయని, వాటిని కాజీపేటలోని రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉత్పత్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూ.716 కోట్లతో కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 2026 జనవరి నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు.

## జర్నలిస్టు దత్తురెడ్డికి నివాళి..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: జర్నలిస్టు దత్తురెడ్డి మృతి చెందడం బాధాకరమని చిట్యాల ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ అన్నారు. బుధవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో దత్తురెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మొట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ నరహరి పద్మ వెంకటరెడ్డి. మొగుళ్లపల్లి పాత్రికేయులు. నిమ్మల సారయ్య చింతకింది రమేష్. వేముల నవీన్ కేతరాజు రజనీకాంత్ నాసాని సాగర్ తోకల వేణు రాళ్లబండి శ్రీనివాస్ మంగళపల్లి శ్రీనివాస్ నిమ్మల భద్రయ్య, కారోబార్ అబ్బు, ఖాదీ మేనేజర్ చెక్క బాపూరావు తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్ కో డైరెక్టర్ గా సంపత్ కుమార్



అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ట్రాన్స్ కో డైరెక్టర్ గా గాదె సంపత్ కుమార్ నియమితులయ్యారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామానికి చెందిన సంపత్ కుమార్ విద్యుత్ శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సీఈ గానూ విధులు నిర్వహించిన ఆయన 2024 అక్టోబరులో రిటైర్డ్ అయ్యారు. సంపత్ కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన్ను కీలకమైన తెలంగాణ ట్రాన్స్ కో డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# తాత్కాలిక ఉద్యోగుల తొలగింపు?

అక్షరదర్బార్, వరంగల్: మహిళా శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా బాల రక్షా భవన్ లోని తాత్కాలిక ఉద్యోగుల్లో కొందరిని జిల్లా కలెక్టర్ డా సత్యశారద తొలగించినట్లు తెలిసింది. బాల రక్షాభవన్ లోని తాత్కాలిక ఉద్యోగులను ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేస్తారు. అయితే ఈసారి కొందరు తాత్కాలిక ఉద్యోగులను రెన్యువల్ చేసే ప్రతిపాదనలకు ఆమోదం తెలపకుండా తాజాగా జిల్లా కలెక్టర్ పక్కన పెట్టినట్లు సమాచారం. పనితీరు సంతృప్తికరంగా లేకపోవడం, అక్రమాల ఆరోపణలు రావటమే బాల రక్షా భవన్ ఉద్యోగుల్లోని కొందరు తాత్కాలిక ఉద్యోగుల తొలగింపునకు కారణమని తెలిసింది. తొలగింపునకు గురైన తాత్కాలిక ఉద్యోగుల్లో దొమ్మాటి రాజు, సరిత, సురేష్, నర్సింహస్వామి, పద్మలత, ప్రణయ్, ఎన్ రాజు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మరో బాల రక్ష భవన్ లో రెన్యువల్ కాకపోయినా తాత్కాలిక ఉద్యోగులు విధుల్లో కొనసాగుతున్నట్లు సమాచారం.







# క్రిమినల్ కేసులు పెట్టాలి

## రేగొండ మండల జర్నలిస్టుల డిమాండ్

అక్షర దర్బార్,రేగొండ : తాడ్వాయి లో జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రేగొండ మండల జర్నలిస్టులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జర్నలిస్టుపై దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దాడి చేసిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పై దాడి చెస్తే ఇక పై సహించేది లేదని అన్నారు.వారి పై కఠిన చర్యలు తీసుకునే వరకు జర్నలిస్టుల పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ ధర్నాలో మండల జర్నలిస్టులు తిరుపతిరెడ్డి, కోటి, శ్రీను, సోమయ్య, రవీందర్, కమలాకర్,కటకం రాజు,పల్నాటి రాజు, రమేష్, రణధీర్, శ్రీధర్, బోయినీ రాజు, లడ్డు, సురేష్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

## - అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీవో శిరీష

అక్షర దర్బార్, ఇనుగుర్తి: పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండాలని సీడీపీఓ శిరీష అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ–5 సెంటర్లో బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఐదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం పెట్టి ఎత్తుకు తగిన బరువు ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దుర్గా, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలపై నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- వెస్ట్ జోన్ పరిధిలోని ఠాణాల సందర్శన



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని వర్ధన్నపేట, రాయపర్తి , కొడకండ్ల, పాలకుర్తి, జఫర్ ఘడ్ పోలీస్ స్టేషన్లతో పాటు వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయం సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సంబంధిత స్టేషన్ ఇన్ స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, ఎన్ని సెక్టార్లు ఉన్నాయి, సెక్టార్‌వారిగా ఎస్ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాలను కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని అన్నారు. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి, నవాబ్ పేట గ్రామానికి చెందిన మహమ్మద్ హకీమ్ బైక్ పై వెళ్తుండగా.. మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న డీసీఎంను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టీడీపీని బలోపేతం చేద్దాం

- 29న ఇనుగుర్తి మండల కమిటీ ఎన్నిక
- మహబూబాబాద్ టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు

అక్షరదర్బార్, ఇనుగుర్తి: తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవటానికి ప్రయత్నం చేస్తామని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్ర రావు అన్నారు.సోమవారం రోజు ఇనుగుర్తి మండల కేంద్రంలోని గంజి రవీందర్ రెడ్డి ఇంటి ఆవరణంలో టిడిపి పునర్నిర్మాణ సమావేశం ఏర్పాటు చేయగా హాజరైన కొండపల్లి రామచంద్ర రావు మాట్లాడుతూ... ఈ నెల 29వ తేదీన ఇనుగుర్తి మండల కమిటీ ఎన్నిక ఉంటుదని ఆ దిశగా అన్ని గ్రామాల్లోకి వెళ్లి సమాచారం ఇవ్వాలని, తదనుగుణంగా పార్టీ బలోపితానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గంజి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ వ్యాస్ టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యుడు, గుజ్జునూరి వెంకన్న,జీలుగుల పుల్లయ్య, కేసముద్రం మండల అధ్యక్షులు ఏషబోయిన ఎల్లయ్య,గంజి రవీందర్ రెడ్డి,శివరాత్రి ముత్తయ్య, మేకల ఉప్పలయ్య, గుండ్రపల్లి పెద్ద శంకరయ్య, గుండ్లపల్లి చిన్న శంకరయ్య, వద్దిరాజు వెంకటేశ్వర్లు, కాడబోయిన వెంకన్న, పోతుల శ్రీను, నరేడ్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915